


వివరాలు మెయిన్‌లో

రాజకీయ, ఆర్థిక, సామాజిక సంక్షోభం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 25 జులై , 2026 | పేజీలు : 6

# నిర్దేశిత గడువులోగా విద్యార్థులకు యూనిఫాంలు

## కలెక్టర్ బి. చంద్రశేఖర్

### ఎల్‌నినో నేపథ్యంలో పంటల మార్పిడికి రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యార్థులకు నిర్దేశించిన గడువులోగా 2 జతల యూనిఫాంలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల యూనిఫాం, ఎల్ నినో నేపథ్యంలో పంటల మార్పిడి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు,రెసిడెన్షియల్,కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు నిర్దేశించిన గడువులోగా రెండు జతల యూనిఫాంలు అందించేందుకు డీఈవో,డీఆర్డీఓ,మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యూనిఫాం కుట్టేందుకు టైలర్ల సంఖ్యను పెంచాలని ఆదేశించారు.యూనిఫాం కుట్టిన తర్వాత ఆయా పాఠశాలల వద్ద ఆల్టరేషన్ చేసేందుకు అవసరమైన టైలర్లను



కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు యూనిఫాంకు సంబంధించిన వివరాలను పోర్టల్‌లో అప్డేట్ చేయాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సక్రమంగా అందించాలని సూచించారు.ఎల్ నినో నేపథ్యంలో చర్యలుఎల్ నినో వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏఈవోలు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తీసుకోవాలని,వరికి బదులుగా వేసే ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించిన విత్తనాలను ప్రభుత్వం నుండి పొందేందుకు ఇండెంట్ సిద్ధం చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి సర్పంచ్‌లతో మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి శంకరనాయక్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి,డీఆర్‌డిఓ శేఖర్ రెడ్డి,డీఈఓ సుశీందర్ రావు పాల్గొన్నారు.

# నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే మందుల సామేల్

**ప్రజాపక్షం/అర్వపల్లి :** నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో నిలబెడతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.34లక్షల అంచనా వ్యయంతో నిర్మించే కెజిబివి పాఠశాలలో సెప్టిక్ ట్యాంకు లు, గ్రామ సమాఖ్య భవనం, బతుకమ్మ కుంటకు సిసి నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులంతా కలిసి కట్టుగా ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, నాయకులు ఇందుర్తి వెంకటరెడ్డి, వెల్పుల రమేష్, సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, కృష్ణా నాయక్, కొరపడిత అవిలయ్య, జీడి వీరస్వామి, వెంకటస్వామి, వివేక్ రెడ్డి పాల్గొన్నారు.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్

**ప్రజాపక్షం/దేవరకొండ;** నీట్ పేపర్ లీక్ కుంభకోణం, విద్యార్థులపై లాఠీచార్జీ నిరసనగా నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని కళాశాలల్లో వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ప్రజాస్వామ్య హక్కుల అణచివేతకు నైతిక బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం గద్దె దిగాలని నీట్ పేపర్ లీక్ కుంభకోణం, విద్యార్థులపై జరిగిన పోలీసు దమనకాండ, ప్రజాస్వామ్య హక్కుల హరించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేష్, వినయ్, జైరాం, చైతన్య, పరమేష్, భానుప్రసాద్, శివ, ప్రణీత, శైభాష్, దేవేందర్, చలపతి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహించి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలో ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠిచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, నిర్భంద






చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, పి.బ్రహ్మం, చేపూరి కొండలు, డి.రవి, సాయికుమార్, ఉపేందర్, గంట నాగరాజు, షేక్ నాగుల్‌మీరా, కడారు మదు, మాదాసు చరణ్, తుమ్మల అరవింద్, మీసాల నరేందర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ సంఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్లతో దేశ రాజదాని ఢిల్లీలో జరుగుతున్నవిద్యార్థి ఉద్యమాన్ని నరేంద్రమోడి అక్రమ లాఠీచార్జిలు చేస్తూ కేసులు పెడుతూ అణిచివేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యచరణ కమిటి పిలుపుమేరకు మునగాలలో ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల బంద్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిడేపల్లి బుచ్చిబాబు, పవన్, సాయికృష్ణ, శ్యామ్, వెంకటేష్, గగన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.





## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణం రావి భద్రారెడ్డి గార్డెన్‌లో మున్సిపల్ , మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో జగన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్, పిఏసిఎస్ చైర్మన్‌లు, మండలానికి సంబంధించిన సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

**ప్రజాపక్షం/మునగాల:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహిస్తున్న నిరసనను అణిచివేసేందుకు నరేంద్రమోడి ప్రభుత్వం అక్రమంగా లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతరాములు, వల్లపురెడ్డి రాంరెడ్డి, ఆర్ సురేందర్‌రెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, బుసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా రీసర్వే



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని బట్లపల్లి గ్రామంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామ సరిహద్దుల గుర్తింపు పనులను చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ పరిశీలన సందర్భంగా తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తో పాటు సర్వే బృందం పాల్గొన్నారు. సర్వే పనుల పురోగతిని అధికారులు ఆర్డీవోకు వివరించారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ సర్వే పనులను వేగవంతంగా,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామ సరిహద్దుల గుర్తింపులో సాంకేతిక అంశాలను సరిగ్గా పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

## ప్రతి అర్హుడు ఓటర్‌గా నమోదు కావాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని 20వ వార్డులోని వెంకన్న బావి ప్రాంతం, 13వ వార్డు మానసనగర్ ప్రాంతాలలో వారు సర్ ప్రక్రియను, బిఎల్ఓలు ఓటర్ల నమోదు, ఫారాల సేకరణ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ వార్డులోని బూత్‌లో ప్రక్రియ నియోజకవర్గంలోనే మందకొడిగా సాగుతుందని వేగవంతం చేయాలని కోరారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోలగాని బాలు గౌడ్, వార్డు కౌన్సిలర్ భూక్య కౌసల్య, భూక్య మహేష్, సర్ పరిశీలకులు, డిసిసి కార్యదర్శి నేరేళ్ల మధు గౌడ్, వల్దాసు దేవేందర్, కొండపల్లి దిలీప్ రెడ్డి, సునీల్ రెడ్డి, గునగంటి హేమ సతీష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల వద్ద సిసి కెమెరాలు పెట్టాలి



**ప్రజాపక్షం/మోతె :** బెల్ట్ షాపుల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు పెట్టాలని ఎస్ఐ బి. లచ్చిరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బెల్ట్ షాపు నిర్వాహకులతో మాట్లాడారు. గ్రామాల్లో జరుగుతున్న అసాంఘీక చర్యలకు బెల్ట్ షాపులు కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు. రాత్రి వేళల్లో తప్ప తాగి బెల్ట్‌షాపులలో ఘర్షణ పడుతూ గ్రామాల్లో అశాంతిని నెలకొలపుతున్నారని దోపిడిలు, దొంగతనాలు జరిగితే ఎలాంటి సాక్ష్యాదారాలు లేకుండా దోషులను పట్టుకోవడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. తాగిన మైకంతో చేసే ప్రతి ఘర్షణకు బెల్ట్‌షాపు యజమానులు ఏమి చెప్పిన చెల్లదని తప్పకుండా సిసి కెమెరాల ఆధారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, సిబ్బంది, ఆయా గ్రామాల బెల్ట్ షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

## కక్కిరేణి పాఠశాలలో అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/రామన్నపేట :** బాలబాలికల భద్రత ఎంతో అవసరమని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు.మండల పరిధిలోని కక్కిరేణి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయసేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞానసదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ప్యానల్ అడ్వకెట్ కూనూరు శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు,బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ప్రాథమిక విధులు, బాలలరక్షణ,బాలల హక్కులు, సేఫ్ టచ్ అన్సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, పారా లీగల్ వాలంటీర్ కె.యాదయ్య,పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రాజన్ బాబు,పాఠశాల చైల్ ప్రొటెక్షన్ అధికారి కె.విద్యారాణి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ సి.హెచ్. ప్రభావతి,సర్పంచ్ సి.హెచ్. మధురవేణి,సామాజిక కార్యకర్త వి.సైదులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజకీయ, ఉద్యోగ, విద్యా మరియు ఇతర రంగాల్లో రిజర్వేషన్లు కల్పించేలా బీసీ రిజర్వేషన్ బిల్లును రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో తప్పనిసరిగా ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోయపల్లి రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు ఉభయ సభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా తమ గొంతు వినిపించి, బిల్లు ఆమోదానికి కృషి చేయాలని కోరారు.బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయడం సామాజిక న్యాయానికి అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, చేగొండి మురళియాదవ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటను తగ్గించండి

**ప్రజాపక్షం/మునగాల:** ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని, రైతులు వరి పంటను సాగు చేసుకోకుండా ఇతర పంటలను సాగు చేసుకోవాలని మునగాల తహసిల్దార్ సరిత కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, మాదవరం, వెంకట్రాంపురం, జగన్నాథపురం, రేపాల గ్రామాల్లో పంటలపై జరిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు వరి పంటను సాగు చేయడం వల్ల నీరు అందక పంట ఎండిపోయే ప్రమాదం ఉందని, దీనికి బదులుగా ఆరుతడి పంటలైన కందులు, మినుములు, పెసర్లు, ఆముదం, బొబ్బెర్లు, ఉలవలు, కూరగాయాలు సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునిత, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నీటి సంరక్షణ పనుల్లో లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేరేడుచర్ల, పాలకవీడు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ పనులు, స్వేచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, విబిజిఆర్‌జిఎస్ కార్యక్రమాల అమలు, మండలాల వారీగా సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. నేరేడుచర్ల, పాలకవీడు మండలాల ఎంపిడివోలు, ఎంపివోలు, ఏపీవోలు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫిల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి వర్షపునీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రతి ఇంటికి వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలోని 7, 8 వార్డులలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమంతో పాటు డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించే విధానాలు, ఇంటి వద్ద రూప్ టాప్ రెయిన్వాటర్, హార్వెస్టింగ్ నిర్మాణాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపు, నీటి కొరత నివారణ, భవిష్యత్ తరాలకు నీటి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ షేక్ యాకుబ్‌పాషా, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మోప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## వర్షాలు కురువాలని ప్రత్యేక ప్రార్థనలు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని పంట పొలాల్లో ముస్లిం సోదరులు వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇటీవల వర్షాలు లేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో అల్లాహ్ కరుణతో మంచి వర్షాలు కురువాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల ముఖాల్లో చిరునవ్వులు చెందాలని దువా చేశారు. స్థానిక మత గురువులు, మసీదు కమిటి సభ్యులు, ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.





## ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల మల్లెలగట్టు శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సేవా ట్రస్ట్ నూతన కమిటి అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన బండారు సుధాకర్, కోశాధికారిగా ఎన్నికైన పాంపాటి శ్రీధర్‌లను శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నీల లక్ష్మయ్య, ముచ్చర్ల కరుణాకర్, రాచమల్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కొడాలా వెంకట్ రెడ్డిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచులు కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి నియామక పత్రాన్ని ఎంపీడీవో మున్నయ్యకు అందజేశారు. బాధ్యతలను స్వీకరించిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, సర్పంచులు,లప్పంగి నరసింహా శిరసవాడ బిక్షంపాల్గొన్నారు.

## బంద్ సక్సెస్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర బంద్ ఎస్ఎఫ్ఐ,పీడీఎస్‌యూ,ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ డివిజన్ కేంద్రంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఖండించారు.విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు రవీందర్,పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు అనిల్,ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ నాయకుడు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాయల్ స్కానింగ్ సెంటర్‌ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. వైద్య రంగంలో సకాలంలో కచ్చితమైన వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకమన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్, డయాగ్నస్టిక్ సేవలు సూర్యాపేట ప్రజలకు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. వైద్య సేవలను కేవలం వ్యాపార కోణంలో కాకుండా సేవా దృక్పదంతో అందించాలని, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, నమ్మకమైన సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే వైద్య సంస్థలు, సేవా సంస్థలు మరిన్ని ఏర్పాటవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించి, రోగాలను తరిమికొట్టాలి




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రజలు పరిశుభ్రతను పాటించి రోగాలను తరిమికొట్టాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. సఫాయి అప్నా, భీమారి భగావో అనే నినాదంతో హుజూర్‌నగర్ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా 6వ, 20 వార్డు, 21 వార్డులలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వ ఉండి దోమలార్వా పెరుగుతునన గాబులు, రోళ్లు, పూల కుండీలు, కూలరలు, పాత టైర్లు, నీటి నిల్వ ఉన్న మురుగునీటి గుంతలు మొదలగు వాటిని గుర్తించి, వాటిలోని నీటిని తొలగించాలని అన్నారు. నీటిని తొలగించలేని గుంతలలో అయిల్ బాల్స్ వేసి డ్రైనేజీలలో డెమో పాస్ ద్రావణాన్ని పిచికారి చేయించడం డెమో పాస్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ, శానిటరి ఇన్స్‌పెక్టర్ అశోక్, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం)కి వ్యకాసా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేలది పద్మావతి రాజీనామా



**ప్రజాపక్షం/కోదాడ:** సిపిఎం పార్టీలో ఉపాధి హామీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న వేలది పద్మావతి పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి, అలాగే అన్ని పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి, అలాగే అన్ని పార్టీ బాధ్యతలకు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం పట్టణ కార్యదర్శి ముత్యాలుకు ఆమె రాజీనామా లేఖను అందజేశారు. రాజీనామా లేఖలో పద్మావతి మాట్లాడుతూ సిపిఎం పార్టీలో పని చేసిన కాలంలో పార్టీ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహించానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేశానని, ముఖ్యంగా భూమిలేని పేదలకు ఇళ్ల స్థలాలు, గృహాల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించానని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా తనకు తగిన ప్రాధాన్యత లభించడంలేదని, పార్టీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించుకునే పరిస్థితి లేకపోవడంతో పాటు వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో వెల్లడించారు. ఇప్పటి వరకు తనతో కలిసి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## మృత్యుపాశాలుగా 11కెవి విద్యుత్ తీగలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలో హైటెన్షన్ విద్యుత్ తీగలు మృత్యుపాశాలుగా మారాయి. నివాస గృహాల మీదుగా వెళ్తున్న 11 కెవి భారీ విద్యుత్ లైన్లు అత్యంత ప్రమాదకరంగా, చేతికందే ఎత్తులో వేలాడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు ఏ తీగ తెగి నెత్తిన పడుతుందో, ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ఇళ్లలో ఉండటానికే జనం వణికిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వీస్తున్న ఈదురు గాలులకు ఈ హైటెన్షన్ తీగలు ఒకదానికొకటి తాకుతూ నిప్పుకణాలను విరజిమ్ముతున్నాయి. ఏ క్షణమైనా ఇవి తెగి పడి భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే ఇళ్ల గోడలు సైతం ఎక్కడ షాక్ కొడతాయోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

**తమ ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్తున్నాయి : స్థానిక నివాసి షేక్ బిక్కం సాబ్**

తమ ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు చాలా కిందికి వేలాడుతున్నాయని, నిత్యం మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు ఉందని స్థానిక నివాసి షేక్ బిక్కం సాబ్ కన్నీంటి పర్యంతమయ్యారు. మా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఉన్న ఇండ్లలో ఈ పరిస్థితి మరీ ఘోరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



## నషా ముక్త్ యువ వికసిత్ భారత్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నషా ముక్త్ యువ వికసిత్ భారత్ కార్యక్రమ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28.07.2026 ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.యువతలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కల్పించడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.కార్యక్రమంలో భాగంగా యువతకు 8 రకాల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డ్యాన్స్,మ్యూజిక్,వ్యాసరచన, కవిత్వం,పెయింటింగ్, స్లోగన్స్, రీల్స్, నుక్కడ్ నాటక్జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామ న్నారు. కావున యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మై భారత్ జిల్లా అధికారి గౌతమ్ రెడ్డి,డివైఎస్ఓ అక్బర్ అలీ,ఎంకె నాయక్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలను నిలిపివేయాలని ధర్నా



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** విద్యుత్ కోతలను నిలిపివేసి రైతులకు నిరంతరాయంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యుడు రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ వ్యవసాయానికి ఆటంకం కల్పించే విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ ఏడికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, కిషన్‌నాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, మండలాల మాజీ అధ్యక్షులు దస్రునాయక్, టివిఎన్‌రెడ్డి పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి :** తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై,విద్యా వ్యవస్థపై చిన్నచూపు చూస్తున్నాయని ఆరోపించారు.ఫలితంగా పాఠశాలల్లో సమస్యలు తిష్టవేసుకున్నాయని ఆరోపించారు. పెద్దాపురం పరిధిలోని మోడల్ స్కూల్ లో గత వారం రోజులుగా తాగునీటి సమస్య ఉందన్నారు.పాత మోటారు మరమ్మతులు చేసినా రెండు రోజులకే కాలిపోతుందని,వెంటనే కొత్త మోటారు తెప్పించి బిగించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య,పల్లెటూరు వెంకటయ్య,కొమ్ము ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ వేగంవంతం చేయాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సర్ ప్రక్రీయను వేగవంతం చేయాలని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటిలోని పోలింగ్ స్టేషన్‌లో బిఎల్‌వో లతో సర్ ప్రక్రీయపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించి విలైనంత త్వరగా పూర్తి చేయాలని బిఎల్‌వోలను అదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, ట్రైనీ డిప్యూటి కలెక్టర్లు రవితేజ, అనూష, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ సైదులు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో రూ. 5లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను శుక్ర వారం గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే మరిపడిగ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరి గింది తెలిపారు. గ్రామంలో అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాపక్షం/గరిడేపల్లి: రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జాతీయ రహదారి పై ఉన్న ప్రమాదకరమైన ప్రాంతాలను జాతీయ రహదా రుల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ప్రధాన ప్రమాద కర స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ ప్రమా దాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈసందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ రహదారిపై వాహనదారుల భద్రతే ధ్యేయంగా ప్రతిరోజు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలి పారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులు కూడా నిబంధనలు పాటించి పోలీసులకు సహక రించాలని కోరారు.

## తప్పులు లేకుండా చూడాలి

ప్రజాపక్షం/చింతలపాలెం : ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని తహశీల్దార్ రామకృ ష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఎల్ఓలకు, బిఎల్ఏలకు నిర్వహిం చిన సమగ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ 100 శాతం జర గాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికా రులు ఆత్రేయ, వెంకటనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, దొర్నల గోవింద రెడ్డి, బిఎల్ఓలు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

ప్రజా పక్షం/నార్కట్‌పల్లి : ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును గణనీయంగా తగ్గించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగు కు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి గౌతమ్ సూచించారు.అమ్మనబోలు గ్రా మంలో రైతులకు అవగాహన సదస్సులో భాగంగా నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే కంది,నువ్వులు, పప్పు ధాన్యాలు,కూర గాయల సాగు చేపట్టాలని అన్నారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులు,నీటి పొదుపు పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.ఈకార్యక్ర మంలో రైతులు,వ్యవసాయ శాఖ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈగల్ స్క్వాడ్, నార్కోటిక్ టీం విస్తృత తనిఖీలు

### గంజాయి,డ్రగ్స్,కల్తీ మద్యం అరికట్టేందుకు పోలీసుల దాడులు



ప్రజాపక్షం/మునుగోడు: జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు జిల్లాలో డ్రగ్స్,గంజాయి,కల్తీ మద్యం నిర్మూలనలో భాగంగా ఈగల్ స్క్వాడ్, నార్కో టిక్ టీం ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.మునుగోడు పోలీసులుతో కలిసి పోలీసు జవాన్లు ప్రత్యేక బృందా లుగా ఏర్పడి మండల కేంద్రంలోని పాన్ షాపులు, వైన్ షాపులు, పాఠశాలలు,కళాశాలలు పరిసర ప్రాంతా లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యువతను డ్రగ్స్, గంజాయి మత్తుకు బానిసలుగా చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికా రులు తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను విచారించి, వారి వద్ద సోదాలు చేశారు.ఈత నిఖీల్లో ఈగల్ స్క్వాడ్ సిబ్బంది నరేష్,నీలకంఠం,సతీష్ తదితరులు పాల్గొన్నారు. పాన్ షాపుల వద్ద అమ్ము తున్న నిషేధిత పదార్థాలను,అక్రమంగా విక్రయిస్తున్న కల్తీ మద్యం సీసాలను తనిఖీ చేశారు.పాఠశాలలు,కళా శాలల వద్ద విద్యార్థులకు డ్రగ్స్ విక్రయించే అవకాశం లేకుండా ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీసులు హెచ్చరించారు.

## మున్సిపల్ అభివృద్ధే మా లక్ష్యం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : మున్సిపాలిటి పరి ధిలో ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివే దిత లక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 5వ వార్డు దురాజపల్లిలో రూ.5లక్షల వ్యయంతో చేప ట్టనున్న మురికి కాలువ నిర్మాణ పనులకు ఆమె శంకు స్థాపన చేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వార్డుల వారీగా అభివృద్ధి పను లను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమ స్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రాధాన్యత ఆధా రంగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ధరావత్ విజయ సక్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, మద్దెబో యిన తిరుమలేష్, నబిఖాన్, కొత్తపల్లి వెంకన్న, మున్సి పల్ డిఈ ప్రణయ్ రెడ్డి, వార్డు ఆఫీసర్ మహేష్, కాంట్రాక్టర్ ఇమ్రాన్ ఖాన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/చివ్వెంల : చెరువులను అక్రమంగా ఆక్ర మించిన వారిపై చర్యలు తీసుకోవాలని గుంజలూరు గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గుంజలూరు గ్రామంలో దొడ్డికుంట, పెద్దచెరువు భూములు ఆక్రమణలను తొల గించాలని కోరుతూ గ్రామ ప్రజలతో కలిసి ఆయన మండల తహశీల్దార్, ఇరిగేషన్ ఈఈకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ చెరువుల పక్కన ఉన్న కొంత మంది రైతులు పొలాల కోసం చెరువులో పెద్ద పెద్ద మడులు చేసి చెరు వుని కుచించకపోయే విధంగా చేశారని ఆరోపించారు. చెరువులు కుచించకపోవడం ద్వారా చెరువు కట్టలు తెగి ఊరు మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైన స్పందించి అక్ర మంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని గ్రామ చెరువులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కామేష్, శ్రీనివాస్, రమేష్, సైదిరెడ్డి, గురవయ్య, అంజయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## బిసి సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : బీసీల ఆలో చనలో మార్పు రావాల్సిన అవసరం ఉందని,బీసీలు రాజ్యాధికారం దిశగా అడు గులు వేయడానికి మన ఆలోచన సాధన సమితి ఒక అద్భుతమైన వేదిక అని తెలం గాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు బెస్త అన్నారు.శుక్ర వారం మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్య క్షులు కటకం నర్సింగరావుని ఆయన మర్యా దపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అనాదిగా బీసీలకు జరుగుతున్న అన్యాయా లపై చర్చించారు.బీసీల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులు ఎందరో ఉన్నప్ప టికీ, కటకం నర్సింగరావు వినూత్న దృక్ప థంతో, సరికొత్త ఆలోచనతో మన ఆలోచన సమితిని ముందుకు తీసుకెళ్తున్నారని కొని యాడారు. రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా చట్టసభల్లో రిజర్వేషన్ల లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## వర్షాలు లేక రైతు కన్నీరు

ప్రజాపక్షం/చింతలపాలెం : మండలంలో ఎల్‌నినో ప్రభావం తో వర్షాలు కురవక చెరువులు, కుంటలు, బోరుబావులు ఎండి పోయాయి. జూన్ నెలలో వేసిన పత్తి, కంది, సోయా, జొన్న వంటి వర్షాధార పంటలు వాడిపోతున్నాయి. కొందరు రైతు లు ఈ మధ్యన మోస్తరుగా కురిసిన వర్షాలకి రెండోసారి విత్త నాలు వేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులు బావుల పూడిక తీయించడం, డ్రమ్ము లు, బిందెలతో, స్ప్రింకర్లతో, డ్రిప్ ద్వారా నీళ్లు తీసుకెళ్లి పంట లను తడపడం వంటి దీనమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. రాను రాను తాగడానికి కూడా నీళ్లు దొరకగా కొన్ని గ్రామాల్లో నరకయాతన పడుతున్నారు. భూమినే నమ్ముకున్న గ్రామీణ ప్రజలు, గత మూడు నెలల నుంచి ఆకాశం వైపు చూస్తూ బోర్లు ఎండిపోయి, పంటలు ఎండిపోయి, వాళ్ళ బతుకులు బీడు బారుతున్నాయి. ఇప్పటికే గ్రామాలలో యువకులు ఒక్కొక్క రుగా పట్నం బాటపట్టారు. భూమిని నమ్ముకున్న రైతులు కూడా పట్టణాలలో కూలీలుగా మారాల్సిన దుస్థితి వచ్చింది.



## బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/నకిరేకల్ : కల్లుగీత కార్మికుల సమస్యల పరి ష్కారం,వృత్తి ఆధునీకరణ,ప్రమాదాల నివారణ,సంక్షేమ చర్యల కోసం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను విజ యవంతం చేయాలనిఆ సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్య దర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గుడుగుంట్ల బుచ్చిరాములు, మండల కమిటీ సభ్యుడు మాద వెంకట్, ఎంపీటీసీ లోడే సాగర్,మాజీ సర్పంచ్ దూలం,మాజీ ఉపసర్పంచ్ రాచకొండ గోవిందు,మాద అంజయ్య పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి



ప్రజాపక్షం/నడిగూడెం: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంర క్షించే బాధ్యత తీసుకోవాలని కోదాడ మార్కెట్ కమిటి చైర్మన్ వేపూరి తిరతపమ్మ సుధీర్ , ఎంపిడివో మల్సూర్ నాయక్ అన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల అవి పెరిగి పెద్దయి పర్యావరణ పరిశుభ్రంగా ఉంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, సర్పంచ్ దున్న శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు బాణాల సతీష్‌కుమార్, కాసాని మాధవి పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాల చుట్టుపక్కల భక్తుల సౌకర్యార్థం తక్షణమే సులభ్ కాంప్లెక్స్ (మరుగుదొడ్లు) ఏర్పాటు చేయాలని కోరుతూ సిఐ టియు ఆధ్వర్యంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి (EO) గారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవడానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు, మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు పాదాల వద్ద దర్శనం చేసుకుని అక్కడి నుండి గుట్టపైకి కాలినడకన వెళ్తుంటారని తెలిపారు. అలాగే ఆర్టీసీ బస్సుల కోసం ప్రతిరోజూ వందలాది మంది భక్తులు పాదాల వద్ద నిరీక్షిస్తుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సీసా శ్రీనివాస్, బండిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, అన్న జానయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టార్ల హరిత పాఠం!

ప్రజాపక్షం/నకిరేకల్ : నల్లబోర్డుపై పర్యావరణ పరిరక్షణ పాఠాలు చెప్పడమే కాదు..ఆచరణలోనూ తాము సైతం అంటూ ఆదర్శంగా నిలిచారు నకిరేకల్ ఉపాధ్యాయులు.మండల స్థాయి ఇన్సర్వీస్ శిక్షణ తరగతుల్లో వారి పర్యావరణ స్పృహ అందరినీ ఆకట్టు కుంది.ట్రైనింగ్‌లో సాధారణంగా వాడే యూజ్ అండ్ త్రో డిస్పోజ బుల్ ప్లేట్లను వారు పక్కనబెట్టేశారు.జన విజ్ఞాన వేదిక (జెవివి) బాధ్యుల పిలుపుతో ఇంటి నుంచే స్టీల్ ప్లేట్లు తెచ్చుకుని,స్వయంగా అందులోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కోకిల,శిశుమ, శ్రీలత,సైదమ్మ,రమణ,జ్యోతి,సునీత,పారిజాత,ఉదయశ్రీ, స్వాజన, గోవర్ధన్,రామ లింగాచారి,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పెంపునకు కృషి

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ ఏ. జానయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బోర్వెల్ రీచార్జ్ గుంత నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. వర్షపు నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు బోర్వెల్ రీచార్జ్ గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒగ్గు కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ ఖమ్మంపాటి మహేష్, ఏపిఓ రవి, పంచాయితీ కార్యదర్శి షేక్ అఖిల్, ఈసి మహేష్, టిఏ ఏకస్వామి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వినూత్న చొరవ

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మాటల్లో చెప్పడం కాదు చేతుల్లో చూపించి పర్యావరణ పరిరక్షణలో పెన్‌పహాడ్ మండల ఉపాధ్యాయులు సరికొత్త ఆదర్శాన్ని చాటారు. నిత్యం వాడే ప్లాస్టిక్ ప్లేట్ల వల్ల ప్రకృతికి జరుగుతున్న తీవ్ర నష్టాన్ని అరికట్టేందుకు, వారు ఒకే తాటిపైకి వచ్చి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా పక్కనబెట్టారు. మండల విద్యాశాఖ అధికారి రవి నేతృత్వంలో ఉపాధ్యాయులందరూ తమ మధ్యాహ్న భోజనానికి స్టీల్ ప్లేట్లను మాత్రమే ఉపయోగిస్తూ పర్యావరణ హితానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, ఉపాధ్యాయులు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు, అల్లాడి సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

# ట్యూషన్ కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు మండలంలోని లింగాల గ్రామ సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం ట్యూషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్ల సమయంలో తమ పిల్లలకు సాయంత్రం వేళల్లో ట్యూషన్ పెట్టించాలని తల్లిదండ్రులు కోరిన కోరికను ఆమె నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. రవి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఎండి షరీఫ్, కాసిం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరహారదీక్ష చేపట్టిన బాదె నర్సయ్య

ప్రజాపక్షం/గరిడేపల్లి: ఢిల్లీలో విద్యార్థులను అమానుషంగా లాఠీచార్జి చేయడం వాటర్ ప్రూఫ్ గియర్ గ్యాస్ రక్తాలు కారేటట్లు కొట్టడం అమానుషమని ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నిరహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తలలు పగిలేటట్టు విచక్షణ రహితంగా లాఠీచార్జి చేయడం బాధకరమని అన్నారు. కేంద్ర మంత్రి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.

# మృతదేహానికి నివాళులు

ప్రజాపక్షం/త్రిపురారం: మండలంలోని త్రిపురారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుముల సుధాకర్ సతీమణిధనలక్ష్మి శుక్రవారం హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి,అక్కడికి వచ్చి మృతదేహానికి పూలమాలు వేశారు. అదేవిధంగా మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలో మాజీ ట్రాక్టర్ చైర్మన్ రామచంద్రనాయక్,స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# హ్యాండ్లూమ్ ఏడిని కలిసిన నూతన చేనేత పాలకవర్గం



ప్రజాపక్షం/మునుగోడు : నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం,మునుగోడు పాలకవర్గం శుక్రవారం అధ్యక్షుడు అవ్వారి భాస్కర్ ఆధ్వర్యంలో చేనేత శాఖ ఏడి గోవిందయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఏడిని శాలువతో సన్మానించారు.అనంతరం ఏడి మాట్లాడుతూ నిరంతరం కార్మికులు అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీర్చాలని తదానుగుణంగా మీ దృష్టికి వచ్చినా ఎదురయ్యే సమస్యల తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.కార్యక్రమంలోఉపాధ్యక్షులు మిరియాల సుభద్ర,కార్యదర్శి రావిరాల కుమార్ కోశాధికారి గంజి నరేందర్ డైరెక్టర్లు కర్నాటి రాజు,బొల్ల చంద్రకళ,చెరిపెల్లి యాదగిరి మిరియాల మధుకర్,చిలుకూరి మధు,మాజీ అధ్యక్షులు సంగిశెట్టి పరమేష్,మాజీ కుల సంఘం అధ్యక్షులు గంజి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో తోటి మానవుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయడం గొప్ప మానవతా సేవ అని నిరూపిస్తూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మిర్యాలగూడకు చెందిన చిట్యాల ప్రణీత్ ఉచిత రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. తన తల్లిదండ్రులు శ్రీనివాస్, పద్మతో పాటు కుటుంబ సభ్యులు, మిత్రుల ప్రోత్సాహంతో సేవాభావాన్ని పెంపొందించుకుని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీ సత్యసాయి సేవా సమితి, లయన్స్ క్లబ్ సహకారంతో హౌసింగ్ బోర్డులోని శ్రీ సత్యసాయి సేవా మందిరంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని డాక్టర్ పందిరి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు కె. రవి, అశ్విన్ కుమార్, జానకిరాములు, జె.రాజు, మునీర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కూటాల రాంబాబు, పి. గోవర్ధన్, కె.శ్రీధర్, శ్రీనివాస్ గుప్తా, కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ అని కొనియాడారు. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో వైద్య బృందం సభ్యులు, సేవా సమితి ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, రక్తదాతలు, యువకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/రామన్నపేట : కల్లుగీత కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ సమావేశం కూనూరు మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గాజుల ఆంజనేయులు రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై ఆగస్టు 2 నుండి 18 వరకు మానుకోట నుండి ట్యాంక్ బండ్ వరకు కల్లుగీత అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కొనసాగుతుందని ఆ దిశలో భాగంగా ఆగస్టు 9 ఆదివారం రామన్నపేటకు వస్తున్న బస్సు యాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ జయప్రదం చేయాలని కోరుతూ బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం,మునికుంట్ల లెనిన్, మండల కమిటీ సభ్యులు పబ్బు సత్తయ్య,పబ్బు వెంకన్న, పబ్బు శేఖర్,గంగాదేవి అంజయ్య పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి



ప్రజాపక్షం/మోటకొండూర్ : నీట్ పరిక్ష విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలతో ఆందోళనలు చేపడతామని ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్, ప్రధాని నరేంద్ర మోడీ నేటి విద్యార్థులు జరిగిన అన్యాయాలకు రాజీనామా చేయాలని కేంద్ర, రాష్ట్ర విద్యార్థి సంఘాల పిలుపు మేరకు మోటకొండూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఆలేటి బాలరాజు, గాదగాని మణికంఠ, బీస సాయి, ఈప్పు మహేష్,గొట్టిపాముల సునీల్ కుమార్, బీరకాయల మధు, మారబోయిన భార్గవి, దీక్షిత, గజరాజ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నేరేడుచర్ల: నీట్ ప్రశ్నపత్రం లీకేజీలో నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను శుక్రవారం నేరేడుచర్ల ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బంద్‌ను విజయవంతం చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రశ్నపత్రం లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని బిజెపి నేతలే పత్రిక ప్రకటన గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షులు చిలకరాజు శ్రీను, జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్, పరికే భరత్, నాగరగోపి, నక్క మహేష్, గోపి, గడ్డం సైదులు, కొప్పిరెడ్డి గణేష్, ఎస్‌కె నయీం పాల్గొన్నారు.





# ప్రజల భాగస్వామ్యం అవసరం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టాలంటే ప్రతి శుక్రవారం డ్రై డేను పాటిస్తూ ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 26వ వార్డులో డ్రై డే, సఫాయి అప్నావో బీమారీ భగావో కార్యక్రమాలతోపాటు డెంగ్యూ, మలేరియా నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పోలగాని మాధవి కృష్ణ, స్వామి నాయుడు, యాదగిరి, ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : అన్ని దానాల కంటే అన్నదానమే గొప్పదని 14వ వార్డు కౌన్సిలర్ గాలి సాయికిరణ్ అన్నారు. శుక్రవారం తన పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు.

# ఎస్ఐఆర్ పూర్తి చేయాలి



ప్రజాపక్షం/చివ్వెంల : నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి బిఎల్ఓలకు సూచించారు. శుక్రవారం మండలంలోని మోదింపురం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను, బిఎల్ఓల పనితీరును ఆయన మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగరపు సునీత ప్రసాద్, నాయకులు చత్రు నాయక్, కాసం లింగారెడ్డి, పిన్నెని కోటేశ్వరరావు, సర్పంచులు బొల్లికొండ సైదులు, గుడిసె రామకృష్ణ పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలి

ప్రజాపక్షం/మునుగోడు : ప్రస్తుత వానాకాలం సీజన్లో ఎల్ నినో పరిస్థితుల ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉల్లోజు వినోద్ కుమార్ రైతులకు సూచించారు.శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో రైతులకు ప్రస్తుత వర్షాలదృష్ట్య ఆరుతడి పంటలు వేయాలని అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి పంటకు బదులుగా జొన్న ,సజ్జ ,మినుములు,నువ్వులు,కంది,వేరుశెనగ,ఆముదము వంటి పంటలు వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మజ,కొరటికల్ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య,ఉప సర్పంచ్ మందుల అంజయ్య,వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్,నేతాజీ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలి



**ప్రజాపక్షం/చండూరుః** నీట్‌పరీక్ష పేపర్ లీకు లకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామ చేయాలని ఏఐఎస్ఎఫ్ చండూరు మండల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో చండూరులో విద్యాసంస్థలను బంద్‌చే యించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పర మేష్ , పల్లె రాజు , సమీర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** ఢిల్లీలో విద్యార్థులు, యువ కులపై లాఠీచార్జీ, భాష్పావాయువులను ప్రయో గించి విద్యార్థి యువకుల పై దాడి చేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఏఐవైఎఫ్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డిండి మండలంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి అఖిల భారత యువజన సమాఖ్య నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్‌కి కారకుమలైన టువంటి వారిని కఠినంగా శిక్షించి దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయా లని అదే విధంగా దేశ ప్రధాని మోదీ విద్యార్థు లకు యువకులకు క్షమాపణ చెప్పాలని,ఎన్టీ ఏను రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థి, యువ తపై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని., దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని, విబిఎస్‌ఏ బిల్లును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు నరేష్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు అజయ్, కోశాధికారి మధు కర్, ఆదిల్, వెంకటేష్, అనిల్, శ్రీకాంత్, చందు, వికాస్, అనిల్, గణేష్, అభిలాష తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/గుండాల;** ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యూఐ, వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ మండల వ్యాప్తంగా విజయవంతం కావడం జరిగిందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దార సతీష్, ఎన్ ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు మధుకర్‌లు తెలి పారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఇర్ఫాన్, కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌కు మార్, ఉదయ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అరవింద్, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ వట్టేపాక యాద గిరి,మామిడి స్టాలిన్,కత్తుల కాన్షిరామ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవి శంకర్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బిఎస్‌పి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని డీఈఓ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజక వర్గ నాయకులు మర్రి శోభా,పట్టాల దినేష్,మధు యాదవ్,సుభాస్ చంద్రబోస్, గ్యార శేఖర్ భాష పాక శివ,బొడ్డు కిరణ్, పి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన



**ప్రజాపక్షం/చండూరుః** ఎల్‌నినో ప్రభావం పరి స్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యా మ్నాయ పంటలను పండించాలని మునుగోడు ఏడిఏ బి. వేణుగోపాల్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని నెర్మట గ్రామంలోని రైతుల పంట పొలాల వద్ద రైతులకు ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం గురించి ,ప్రత్యా మ్నాయ పంటల సాగు గురించి అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం వలన వర్షాలు కురువక భూగర్భ జలాలు తగ్గుతాయని అన్నారు. భూగర్భ జలాలు తగ్గడం వలన వరి పంట సాగుపై తీవ్ర ప్రభావం పడుతుందని దీనిని గమనించి రైతులు ముందు జాగ్రతగా వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటసాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మల్లేశం , తులసి రామ్, శ్రీనివాస్తవ ,ఆశిష్ టెక్నికల్ ఆఫీసర్లు ,ఏఈఓ నాగార్జున , రైతులు పాల్గొన్నారు.

# బిజెపి నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం




**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం భార తీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను ప్రతి ఇంటికి చేరవేసి పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని కార్యకర్త లకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మనోహ ర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కళ్యాణ్‌నాయక్, కుమార్, లాలునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మొగులయ్య, వీరా రెడ్డి, నర్సింహా, విద్యాసాగర్, రాములు, వెంకటే శ్వర్లు, పట్టణ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు





















**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ ః** భువనగిరి పట్టణంలోని బాబు జగజీవన్ రావు చౌరస్తా వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. బిఆర్ఎస్ పట్టణ, మండల, నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో శుక్ర వారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్యని ర్వాహక అధ్యక్షుడు మాజీ ఐటీ శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రజాపక్షం/హాలియా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు హాలియాలోని రామాల యంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, ఎక్క లూరి శ్రీనివాస్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మేకల రాజిరెడ్డి,కొండూరు శంకర్ గౌడ్, మహేష్ గౌడ్,మట్టిపల్లి రాజు,వెంకట్ గౌడ్ తో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గంలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడు కలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమా వత్ రవీంంద్రకుమార్ హాజరై స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













**ప్రజాపక్షం/మునగాల/నేరేడుచర్ల/తుంగతుర్తి/మోతె/నకిరే కల్/నడిగూడెం/చందంపేట/నేరేడుగొమ్ము/డిండి /రామన్న పేట/మోటకొండూర్/అడ్డగూడూరు/నాంపల్లి /అర్వపల్లి/నూ తనకల్/చింతలపాలెం/యాదగిరిగుట్ట :** భారత రాష్ట్ర సమితి కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం మండల పలు కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.



# ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** :ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఓటర్ల ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి నియోజకవర్గంలో 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బిఎల్‌ఏలను శాలువాలతో ఘనంగా సన్మానించి, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే అత్యంత విలువైన ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. ఓటు హక్కు ఉన్నప్పుడే వ్యక్తికి సమాజంలో గౌరవంతో పాటు నిర్భయంగా అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఫారాలు నింపి, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పార్టీ నాయకులు, బిఎల్‌ఏలు, బిఎల్‌ఓల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే 98.5 శాతం ఎన్యూమరేషన్ పూర్తి కావడం సంతోషకరమని, త్వరలోనే ఇది 99 శాతానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే భువనగిరిలో 93 శాతం, నల్గొండలో 85 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మరో వారం రోజుల సమయం ఉన్నందున, బయట ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు సైతం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు నమోదు కాకుండా మిగిలిపోకూడదని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైనదని అన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు చేపట్టిన SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బిఎల్‌ఏలు, నాయకులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 100 శాతం మ్యాపింగ్ పూర్తి చేసి ఆదర్శంగా నిలిచిన బిఎల్‌ఏల కృషికి గుర్తింపుగా నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, పాక్స్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు జె.నగేష్, ముద్దసాని సిద్ధులు, దిగోజు నరసింహా చారి, బత్తిని ఉప్పలయ్య గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, బిఎల్‌ఏలు పాల్గొన్నారు.



# వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

## జలసిరి అమలుపై అడిషనల్ డీఆర్డీవో సమీక్ష

**ప్రజాపక్షం/తుర్కపల్లి** :వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, తుర్కపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో సురేష్ మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘబంధాల ద్వారా చేపడుతున్న జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'ప్రతి ఇంటికిఇంకుడు గుంత, ప్రతి పొలానికిపంట కుంట, ప్రతి ఊరికిఊటకుంట' అనే నినాదంతో నీటి సంరక్షణ చర్యలను గ్రామాల్లో విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతున్నందున భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రజలను చైతన్యపరుస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎండిపోయిన బోరుబావులను పునరుద్ధరించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఈజీఎస్ శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఏఈ (పీఆర్) ఆధ్వర్యంలో సంఘబంధాల సమన్వయంతో నిర్మాణంలో ఉన్న ఎస్హెచ్జీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎల్. గీతారెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఏపీఓ ఎర్ర నారాయణ, ఈసీ యశోద, ఏఈ (పీఆర్) చక్రధర్, ఏఈ (ఐబీ) బిక్కు నాయక్, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, టీఏలు చందు, జ్యోతి, జైపాల్, భాస్కర్, ఏఈ (ఆర్డబ్ల్యూఎస్) అనంతరెడ్డి, ఏఈ (హౌసింగ్) నరేష్, గ్రామ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, సీసీ/ఐకేపీ సిబ్బంది, అన్ని గ్రామాల సంఘబంధాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వడంలో విఫలం

## మాజీ మంత్రి హరీష్ రావు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : రేవంత్ సర్కార్ ది మాటలు ఏమో కోటల్ దాటుతున్నాయని చేతలు మాత్రం గడప దాటడం లేదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సోలిపేట కు చెందిన మాజీ సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్ వారి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని. మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్ట సాయి రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తో కలిసి పరామర్శించి వారి కుటుంబాలకు ఆత్మధైర్యం కోల్పోవద్దని బిఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని. చీకటి పాలన నడుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని సోలిపేట లో ఉన్న సబ్‌స్టేషన్ ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించగా రైతులకు 24 గంటల కరెంటు ఇస్తుందా మన గొప్ప చెప్పడం కాదు రికార్డులు చూస్తే 10 గంటలకు కూడా కరెంటు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఆ 10 గంటల్లో కూడా ఫోటోలు పెడుతూ రైతులను మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఇది నారపోసే టైం అని ఇలాంటి టైంలో రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వకుండా రేవంత్ సర్కార్ మోసం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. రైతులకు రైతు బీమా రుణమాఫీ రైతు భరోసా రైతు బంధు ఏమీ ఇవ్వడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. మండలంలో రైతు చనిపోతే రైతు బీమా ఎక్కడ పోయిందని ఏవో నీ ప్రశ్నించగా మండలంలో పది పెండింగ్ ఉన్నాయని ఆమె చెప్పారని ఇదే పరిస్థితి రాష్ట్రంలో ఇంకా రైతు బీమా 4వేయిల చనిపోయిన రైతులకు ఒక్కొక్కరికి 5 లక్షలు రూపాయల చెక్కులు పెండింగ్లో ఉన్నాయని ఎప్పటిలోగా రైతు బీమా రైతులకు వేస్తారు అని డిమాండ్ చేశారు . ఎక్కడ కూడా రైతులకు మెరుగు చేయలేని రైతులను నట్టేట ముంచిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముళ్ల కట్ట పట్టుకొని రేవంత్ సర్కారులు పొడిస్తేనే నిద్రలేస్తున్నారని. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల బొగ్గు నిలువలు లేకపోవడంతో1870 యూనిట్ల విద్యుత్ ఆగిపోయింది. మిషన్ భగీరథ పై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి నాణ్యమైన ప్రజలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆడవారు కాలి బిందెలతో ధర్నాలు చేస్తున్నారని రైతులు ఎరువుల కోసం చెప్పులు లైన్లో పెడుతున్నారని ఎక్కడ కూడా ప్రజలు సుఖశాంతులతో లేరని నట్టేట ప్రజలను ముంచి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఆయన అన్నారు త్వరలోనే అఖండ మెజారిటీతో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ఆయన జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూ సంరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొలుగు లక్ష్మయ్య



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : తెలంగాణ భూ సంరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యాదాద్రి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన మొలుగు లక్ష్మయ్యని నియమిస్తూ తెలంగాణ భూ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి మీటింగ్లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మొలుగు లక్ష్మయ్య మాట్లాడుతూ ఆనాడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వమే అసైన్మెంట్ భూమి పంపిణీ చేసింది. అసైన్మెంట్ భూములపై యజమాన్య హక్కు కల్పిస్తామని పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ చేవెళ్ల సభలో అటు రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చినారు. కావున అట్టి భూములపై యజమాని హక్కు కల్పించే వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం ఉధృతం చేసి తమ హక్కులను సాధించుకుంటామని అన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి

**ప్రజాపక్షం/బీబీనగర్** : రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్‌గా ఎంపికైన పొట్టల శ్యామ్ గౌడ్ ప్రమాణస్వీకారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేశామని రాబోవు రోజుల్లో రైతులకు ఎరువులు సకాలంలో అందించి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు. అదేవిధంగా మండలంలోని జైనపల్లి గ్రామంలో ధాన్యం నిల్వ చేయడానికి మూడు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని త్వరలోనే గోదాముల నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేసి రైతులకు అందుబాటులో తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పల్లెగూడెం గ్రామంలో 15 ఎకరాల్లో సోలార్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పిఎసిఎస్‌లకు మంజూరు చేసిందని ఆయన తెలిపారు చైర్మన్ శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ చైర్మన్ పదవి కోసం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చేసిన చూసి ఎంతో అభినందనీయమని ఈ పదవికి వన్నె తెచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా బీబీనగర్ మండలం లోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సొరకాయ సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి భువనగిరి గ్రంథాలయం చైర్మన్ అవేజ్, భువనగిరి సింగల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి, చందుపట్ల చైర్మన్ సతీష్, వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగళి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, టంటం లక్ష్మయ్య, సంధిగారి బసవయ్య, డైరెక్టర్లు గండు బసవయ్య యాదవ్, చెట్టి బాలమణి, ఉప్పలంచి శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

